# అతనికంటె ఘనుడు

ఇంటినిండా పుస్తకాలే నాయేమిటి యేమిటి వాటివల్ల లాభం అనడిగింది సుభద్రమ్మ.

యెవరింటో పుస్తకాలుంటాయో వారు కళాకారులనీ వారికి హృదయముందనీ, మానవతగలవారనీ, రసికులనీ వివేకంగలవారనీ చెప్పబడతారట మీరు, అల్మార్లలోని అద్దాల తలుపులున్న బీరువాలలోనివీ చూసే విడ్డూరపడు తున్నారే. ఇంకా పెట్టెలనిండా వున్నాయి ఒక్కోపుస్తకం కొన్నానని గుర్తుండక నాలుగుసార్లు కొన్నారు. మరీవెల అధికంగా కనబడితే, యీపుస్తకం కొన్నట్టున్నానే అని సందేహించి కొనరు. అని చెప్పింది సేమిని.

సాహిత్యమంటే అంతగౌరవమూ లేక డబ్బు ఖర్చు చేసుకోటం సరదా? వెతికికొంటారా? అని మళ్లా ప్రశ్నించింది సుభద్రమ్మ.

—*—

పుస్తకం కొనటమనేది ఒక అలవాటు. రైల్వేస్టేషన్‌లో, పుస్తకాలషాపుల్లో, ఒక్కోసారి, నేలమీద పెట్టి అమ్మే పాతపుస్తకాలు గూడా కొనితెస్తారు. అదొక అలవాటు, పుస్తకప్రియుడు అనుకోవాలి. ఒకసారి, నాలుగురోడ్ల కూడలిలో ఒకబ్రాహ్మడు వెల వెల పోతూ కనిపించాట బస్సుకోసం యెదురు చూస్తున్న యీయన, యేమిటి యిబ్బంది? అని అడిగారుట బాబా పంచీలో డబ్బు కొట్టేశారెవరో. బస్సెక్కిపోవాలన్నా చిల్లరన్నా లేదు. మీకిపుస్తకం కావాలంటే సగంధరకమ్ముతాను కులమూగోత్రమూ. శాఖా, యింటి పేరూ చెపుతుంది పుస్తకం ఇంటి పేరుచదివే వారిశాఖా వారిఋషి తెలుసుకోవచ్చు. దొంగ

పుస్తకం యెత్తుకపోలేదు. నేనే దీనిని ప్రచురించాను. ఇదిచదితే వినోదం గూడా కలుగుతుంది. పెళ్ళిళ్ల సమయంలో యింటి పేరు తెలియగానే తక్కినవి తెలుసుకోవచ్చు దత్తతకోసం చూస్తున్నా సగోత్రికులౌనాకాదా తెలుసు కోవచ్చు అన్నాడట బ్రాహ్మడు.

పుస్తకమందుకుని పేజీలు తిప్పి చదివి, నవ్వుకుని వెంటనే అక్కడికక్కడే డబ్బుతీసి అసలు ధరచెల్లించేరు, తనబస్సువచ్చింది యెక్కి వచ్చేశారు చిన్నపుస్తకాలు శతకాలు పిల్లలకోసం విడివిడిగా కొన్నా, శతకమంజరి అనే పుస్తకం పెద్ద అచ్చు, కనీసం పన్నెండు శతకాలన్నా వున్నాయిందులో. అట్టగట్టిది, అదీకొని తెచ్చారు. వీరబ్రహ్మంగారి తత్త్వాలు_ కవులచరిత్రలన్న పుస్తకం_ జాతకమార్తాండం బృహజ్జాతకం కొన్నారు. సంధ్యావందనం చిన్నది నాలుగు సార్లుకొని తెచ్చారు. తాను సంధ్యవార్చరు వేదాలకి సంబంధించినవి, గీత. చిన్నపుంకాలు వుపనిషత్తులు, స్తోత్రకదంబం, పామిస్ట్రీ ఇంద్రజాలం సైన్సు, హిమాలయాలగురించి బొమ్మలున్నది. కలల ఫలితాలు, పంచాంగాలు, సంఖ్యాశాస్త్రం, పేకాట బ్రిడ్జ్, ఒకటేమిటి, ఇంగ్లీషు నవలలు కొనేయటమే. చదవగలిగినవి చదివి పుస్తకం కొనటమనేది అలవాటు అని తేల్చింది.

గ్రంథాలయం పెట్టకపోయారూ? అని నవ్వింది సుభద్రమ్మ.

అంత అవసరంలేదు. అడిగనవారికి యెన్ని పుస్తకాలన్నా యిస్తారు ఇంగ్లీషువీ తెలుగువీ, తిరిగి యిచ్చారా లేదా అనే

విచారమేలేదు, ఇంకా ఆలయ మెందుకూ? ఆ ఆలయాన్ని
నేనుచిమ్మాలి నీటుగా సద్దివుంచాలి, అడిగిన పుస్తకం వెంటనే
యివ్వాలి. స్వంతయిల్లు నీటుగా వుంచేవ్పటికే పాకమారు
తున్నది, పత్రికలు అమ్మేస్తూవుంటా. లేకపోతే వాటికోసం
ఒకపైపుభాగం కేటాయించాలి. అన్కినవ్వింది. అంత డబ్బా?
అని సందేహం వెల్లడించింది, సుభద్రమ్మ స్వార్జితం అందుకే
ఆధీనా. తనస్వార్జితం తన యిష్టమొచ్చినట్లు ఖర్చు చేసు
కోవాలని ఆశయం.

పిల్లలకు పెళ్లిళ్లు చేయాల్సి వుంటుందనే గుర్తురాదా.
అటు వంటిది ఆశయంలో ఒకభాగంగా వుండదూ?

సౌమిని బాగానవ్వింది. యెన్నిక చేయబోయే అల్లుడెట్టి
వాడౌతాడో, వాడు ఫర్నిచర్ కొనటంలో వుత్సాహం గలవాడౌ
తాడేమో మాబావకర్లు కొనటంలో మంచి వుత్సాహంచూపాడు,
కారు పాతైదై, రిపేర్లకు రాకముందే, అది అమ్మి పైన డబ్బేసి
కొత్తదికొని తోలుతాడు. పైన వేసిన డబ్బు అప్పు, అప్పు
తీరుస్తూవుంటాడు. జీతం నెలచివరి వరకూరాదు. యెటామొటిగా
సరిపోతుంది, మాఅక్క సరిపెడుతుంది, పిల్లలపెళ్లిళ్లాగో,
కట్నంపోయెద్దా? ఇదేం మొగుడో! అని దిగులు పడుతూ
వుంటుంది.

సుభద్రమ్మ నవ్వింది. అదీ నిజమే నోయీ. నేనలా
గమనించలేదు, మాఆయన యిప్పటికి కనీసం ఆరు, ఫ్లాట్స్ని
మార్చి మార్చి కొన్నాడు. ఇది అన్నిటికీ దగ్గర అని మొద
టిది. అది పిల్లలబడికి కాలేజీకి దగ్గర అనీ, యింకొకటి సౌకర్యం
వున్నదనీ, మరొకటి నీళ్లయిబ్బంది లేదనీ బోర్ పెల్ వున్నదనీ,

ఇంకోచోట బాగాగాలీ వెలుతురూ రావటమేగాక స్లమ్‌కి దూరంగా వుండి నిశ్శబ్దంగా వున్నదనీ, రోగాలు అంటుకోవనీ చెపుతూ మార్చి మార్చి మళ్లా డబ్బేసి కొన్నారు, ఇల్లు మారటం యాతన, మళ్లా గృహప్రవేశతతంగం, పార్టీ, చుట్టాలు. నాకు అత్తవారు పెట్టిన నగలన్నీ అయిపోయినై మెరుగుడైపాయె. మావాళ్లు పెట్టిన నగలు లాకర్లోపెట్టించా పిల్లపెళ్లి కెదుగుతున్నది. దాని వంటిమీద బంగారం పెట్టద్దూ కనీసం యాభై వేలైనా కావాలి కొత్తనగలు కొనాలంటే, మనిషికో వెఱ్ఱిమహిలో. ఈ సంగతులకేంతే, నీకు విశ్రాంతిగా వున్నరోజునాకు ఫోన్ చేయి. కాసేపు పట్టణంలో తిరిగి వద్దాము.

అలాగే అనిలేంచి సౌమిని. దీవం వేసింది. బొట్టుపెట్టి తాంబూలంలో రెండరటి పళ్లుంచి చేతులో వుంచింది.

## 2

వాళ్లిద్దరూ బీచీకి చేరుతుండగా, జనులకోలాహలం వినిపించింది. యేదో వుత్సవం జరుపుతున్నారని సంతోషించారిద్దరూ. పురజనులు సందడి చేస్తున్నారు. గజ్జెలచప్పుడు. కోలాటం కర్రల చప్పుడూ, ఆకాశంలో హెలికాప్టర్ విన్యాసాలూ చూస్తు తిరుగుతున్నారు, కొత్తగా నిర్మించిన అంగడులు, రకరకాల అమ్మకాలు, సముద్రపుగుల్లల చేసిన బొమ్మలు, గోడలనలంకరించేవి, వుంగరాలు చూస్తువెళ్తున్నారిద్దరూ, ఒకస్టాల్లో పుస్తకాలమ్ముతున్నారు.

రండి రండి, ఈవుత్సవం నాలుగురోజులూ, పుస్తకాలు సగంధరకే అమ్మదలచాము. డిస్కౌంట్‌యిస్తాము మరలా

యిట్టి వేడుకలెవ్వుడో? కొనండి చదివి వినోదించండి. అని ఆహ్వానిస్తున్నారు.

ఒకామె సుభద్రమ్మను గుర్తుపట్టినట్టున్నది.

మీరా! వదినగారూ! ఇప్పుడెక్కడుంటున్నారూ? కొత్త ఫ్లాట్ కొని దాంట్లోకి మారారా? పిల్లలుమిమ్మల్ని కొత్తయింట్లో చూశామన్నారు లెండి. యేదైనాకొనండి.

సుభద్రకు సరిగా గుర్తురాక చూస్తునంది. కరెంట్‌కోత యెక్కువై యింకా దీపాలు వెలగలేదు, ఆరుకావాలి.

ఇంకో ఆమెగూడా పిలిచింది.

రండి అలా నిలబడ్డారేం మీబంధుతేనా ఆమెదూరంగా నిలబడి పోయారేం? పుస్తకాలు కొనటంలో పుత్సాహంలేదా? అని చెయ్యి పట్టుకు క్షీసికెళ్ళి కుర్చీ యిచ్చి కూచోమన్నది.

సుభద్రమ్మ కూచున్నది,

లేకేం చాలాపుత్సాహమున్నది. వాళ్లింటినిండా పుస్తకాలే. ఇంక చోటులేదని, బలవంతంగా కొనిపిస్తారేమోనని అక్కడేనిలబడి పోయింది. అని నవ్వింది.

అమ్మే ఆమె పెద్దగా నవ్వింది.

అయితే ఆమె మాబంధువే తప్పకుండా, రండి రండి అని చెయ్యివూపింది. సౌమిని మెల్లిగా వచ్చింది.

చూడండి యేమైనా నచ్చుతాయేమో, కొనక్కర్లేదు. ఊరికేచూడండి, మనం మనం ఒకటి. మాయింటినిండా నూపుస్తకాలే. మావికాళ యితరుపబ్లికేషన్స్ గూడానూ,

పుస్తక విక్రేతలా? ప్రచురణకర్తలా? అనడుగుతూ పుస్తకాల అట్టలూ పేర్లూ చూస్తున్నది సౌమిని కొన్ని ముఖ చిత్రాలు బాగున్నాయి.

సుభద్రమ్మ మొహాన సంతోషం వెలిగింది.

ఆ! ఇప్పుడు గుర్తొచ్చిందమ్మాయ్? అని నుదురు కొట్టుకున్నది, మీరు దామోదరం పంతులుగారి పిల్లలుగదూ పంతులుగారు బావున్నారా మీఅమ్మగారు పోయినప్పుడు వచ్చి చూచానంతే. మాళ్లా నేను రావటం పడలేదు మీతల్లిగారు మహా సాధ్వి, యెన్ని పూజలు, యెన్ని వ్రతాలు యెన్ని నోములు పూజావిధానాలన్నీ కంఠోపాఠమే, అన్నీ పిల్లల కోసం భర్త కోసమే వారిక్షేమం, కోరిచేసేవారు వాళ్ల అభివృద్ధికోసమే జపమూ వుపవాసాలూ చేశారు శ్రీసూక్తం, భూసూక్తం శ్యామాలాష్టకం మృదువైన గొంతు చల్లని మాటకోపమే యెరగదు అని మెహం అద్దుకున్నది

గుర్తొచ్చానే, పంతులుగారీ మధ్యే స్వర్గస్థులైరనారు, ఆయన మొదలుపెట్టిచ బిజినెస్, మేం రన్‌చేయాల్సి వచ్చింది, ఇద్దీపదిచ్చారనుకోండి, కాని కష్టమే, అంతబాగారాదు, టైమూ లేదు వుద్యోగమూచేసుకోవాలి నిద్రలేచింది మొదలూ పరుగే. అలాచెపుతూనే కొనటానికి వచ్చిన వారికి వారడిగిన పుస్తకాలిచ్చి బిల్‌వాసి డబ్బులో అందుకుని డబ్బాలో వదేసి మూస్తున్నది

అయ్యోపాపం! నాకు తెలియదు బాగా పేరు పొంది బిరుదుగూడా తెచ్చుకున్నారని విన్నా మేము బదిలీ అయి శ్రీకాకుళంజిల్లావేపు వెళ్లాము. వివరాలు తెలియవు.

తెచ్చుకున్నారు. బిరుదు పెద్దదేయిచ్చారు. ఇంకా యెవార్డ్ యిప్పించాలని చూస్తున్నారు. హఠాత్తుగా యెటాక్ వచ్చి పోయారు అస్తంతా హరించుకుపోతున్నా సారస్వత సేవా సరస్వతీ ఆరాధనా మానలేదు! అన్నది వ్యంగ్యంగా, గొంతులో మార్దవమూ లేదు.

ఆమెకు మొహాన యెర్రని బొట్టువున్నా మాంగల్య శోభామట్టిలూ లేవని, దీపాను వెలిగాక సుభద్రమ్మ గమనించింది.

చాలా పొలాలుండాలే పెళ్లిళ్లకి అమ్మేశారా?

కొంతే అంతాకాదు ఒకమ్మాయికే కొంత అమ్మి పెళ్లి అయిందని అనిపించారు, వుద్యోగం చేసే కోడలు కట్నంతోనే వచ్చింది. ఈలోపలతల్లిగారు తనువు చాలించారు ఇంక అడిగే వారూలేరు అడ్డు పడేవారూలేరు, యేద్చేవారూలేరు మొత్తుకునేవారూలేరు దాంతో పంతులుగారికి స్వేచ్ఛలభించింది. సరస్వతీ ఆరాధనలోతన్మయులై భూములన్నీ దేనికే చెందేట్టు చేశారు అంతటితో ఆరాధన ఆపేస్తేబాగుండేది ప్రచురణ ఆలస్య మౌతున్నదని, తప్పొప్పుల పట్టిక పెద్దదౌతున్నదని, విసుగెంది ప్రచురణ అఫీసుస్థాపించారు. తప్పొప్పులపట్టిక అయితే చాలా చిన్నదైపోయింది గానండీ, వర్కర్స్ జీతాలు పెంచాల్సి వచ్చింది పంతులుగారికంటె ఘనులున్నారను కోండి. వెనకటి రోజుల్లోయేజాందారో అదుకునే వాడు. ముఖచిత్రాలు

ఆకర్షవంతంగా వుండిపుస్తకాలు చూడముచ్చటగా వచ్చినా, మీకు పెళ్ళిళ్ళు యెంతగడ్డు సమస్యగామారాయో, వాటిని వది లించుకోటం గూడా సమస్యే అయింది దానికీ బిజినెస్‌లో నేర్పువుండాలి మీ పితాజీకి ఆనేర్పు లేదు తండ్రి గదూ. మేముసాయంపట్టాల్సి వచ్చింది అలా వేదన వెల్లడిస్తునే పుస్తక విక్రయం చేస్తున్నదామె

అయ్యో! అని నోటిమీద చెయ్యేసుకున్నాది సుభద్రమ్మ

నీకు చెల్లెళ్ళుండాలే! అన్నది.

ఉన్నారు. వాళ్లా తండ్రి ఋణంతీరుస్తున్నారు,

అయ్యో! అదేం ఆరాధనా పిల్లలపెళ్ళిళ్ళుకానిచ్చుకో వద్దూ? అని స్వగతంలాగా మెల్లిగా అన్నది. అంత్లాటి ఆగక దవడ మీద చెయ్యివేసుకుని, ఇదెక్కడి విడ్డూరం! ముందు కూతుళ్లను పంపేసి, తరవాత ఆరాధన సాగించుకోవచ్చునే, అన్నాది.

అదేలాసాధ్యమండీ! ఒకకూతురికోసమే కొంత భూమి అమ్మాల్సివచ్చింది. అందరి నీతో వేయుటంలో మునిగితే భూమి మిగులు తుందా? ఆరాధనెలా చేస్తారూ? మీరే అన్నారుగా పంతులుగారన్నీ;

నిష్ఠూరమల్లె వినిపించింది సుభద్రమ్మకి

పోనీ మీరే కానిచ్చుకోకపోయారు? రాజీలాగా అన్నాది,

అదీ అసాధ్యమే, తండ్రిఋణం తీర్చద్దూ. సాయపడే వాడొస్తాడా, సంసారం మీదబడగానే స్వార్థం బలిసి తండ్రి ఋణం త్తీర్చాలని మరిచిపోతాము. అని నవ్విందామె.

పరిశీలనగా చూసి తలంచుకుని గొణుకున్నది సుభద్రమ్మ తలసగం నెరిసిందే. ఇంకేం జరుగుతుంది? అని తలెత్తి నాలుగు వేపులా చూస్తే దీపాలవెలుగులో సౌమిన్ని కంటబడింది. యేమీ కొన్నట్టులేదు. ఉరికేతిరగేస్తున్నది.

సుభద్రమ్మ బల్లవేపు చూసింది, బొత్తులుచూకనిపించాయి. పేర్లు యెవరివో, కొన్ని అనువాదాలుకొన్ని స్వీయ రచనలు కొన్నివ్యాఖ్యానాలు కొన్నియోగం చెప్పేవి కొన్ని మత సంబంధమైనవి, నవలలు. కథల పుస్తకాలు.

సుభద్రమ్మ తేరుకున్నది. సగం అమ్ముడు పోయాయా? ఈవుత్సవం ముగిసేలోపల యివీ అమ్ముడు పోతాయేమో. యెవరన్నా అడిగితే. అనడిగింది.

ఇంటి దగ్గర చాలావున్నాయండి రేపు వచ్చేప్పుడు తెస్తాం. ఇంటినిండా వున్నవాటిని వదిలించుకోవద్దూ? ఇంకా ప్రచురణాలయంలో, ముద్రితమై, అట్టలూ ముఖచిత్రాలూ సిద్ధంగావున్నాయి, వాటినీ పూర్తిచేయించి తెస్తాము. వరుఅవి గూడానూ, ఇదే మాకిచ్చిన తర్ఫీద్. అని కొనే వారడిగేవేపు వెళ్లిపోయింది ఆమె.

సుభద్రమ్మ నీరసించింది, కూచో లేక లేచింది.

సౌమినీ పోదామా? పొద్దుపోయి తొమ్మిదైందేమో. ఇంటి దగ్గర యెదురుచూస్తూవుండాలి. అన్నది.

పోదాం రండి మీరేదో మాట్లాడుతున్నారని నేనుతొందర పెట్టలేదు. అని వచ్చేసింది.

ఇద్దరూ జనులను తప్పించుకుంటూ రోడ్డెక్కారు. రోడ్డు మీద జనం ఆటేలేరు ఆటోరాగానే యెక్కి వెళ్లాల్సిన చోటు చెప్పిమీటరు చూశారు.

ఆటో పరుగెత్తుతున్నది.

వాళ్ళు జాబ్స్, చేస్తున్నామన్నారు: అన్నది సుభద్రమ్మ అంత పెద్దవిగాదు. ఈ ఆరాధన హాబీ అన్నమాట వేణ్ణీళ్లూ చన్నీళ్ళలాగా వాడుకుంటారన్నమాట అన్నది తేలిగ్గా అతని కంటె ఘనుడు అని ఒకసామెత వున్నాది.

అవును. విన్నాను.

ఈలెక్కన మీ ఆయనే నయమేమో. స్వార్జితంతో పుస్తకాలను గౌరవిస్తున్నాడు. స్వర్గస్థుడు పిత్రార్జితంతో సరస్వతీ భక్తుడని బిరుదుపొందాడు. విచారంగా అన్నది.

ఇద్దరికీ ఒక పోలికవున్నది. ఆకుమార్తెలకు గృహస్థాశ్రమంమీద ఆసక్తిలేకుండా చేయుట ఇంకా గొప్పవారు, సరస్వతిని ఆరాధించటంలో అవ్వాలపాలైతే. సరస్వతీదేవి భార్యరూపంలో, మరో రూపంలోనోవచ్చి, తనను ఆరాధించినవారికి విముక్తి కలిగించేది. మున్షీ ప్రేమచంద్ భార్య అలాటిదే. అట్టిమేటి ఆరాధకులకూ బిరుదులొచ్చాయి. అన్నది.

ఆటో గమ్యం చేరింది.

*-*